# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం.4/2017

తేది. 15-06-2017

**డియర్ కామ్రేడ్స్,**

I. బి.ఎస్.ఎన్.లో పనిచేస్తున్న 2 లక్షల 9 వేల మంది ఉద్యోగులకు 3వ వేతన ఒప్పందం చాలా ముఖ్యమైనది. దీనిపై వివరాలు ఇంతకు పూర్వము కొన్నింటిని మీ ముందుంచాను. కానీ ప్రస్తుత పరిస్థితి కొంత భిన్నంగా, క్లిష్టంగా వున్నది. కానీ 3వ వేతన ఒప్పందము సాధించుట అసాధ్యమైన పని కాదు. దానికి అందరము కలిసి కట్టుగా పోరాడాల్సిన సమయము ఆసన్నమైనది. ప్రభుత్వము పి.ఎస్.యు.లలోని ఎగ్జిక్యూటీవ్‌లకు మూడవ వేతన కమిటీని జూన్ 9, 2016న శ్రీ సతీష్ చంద్ర గారి అధ్యక్షతన నియమించింది. అప్పుడే రెండు నిబంధనలు కూడా పెట్టింది. దానిలో ముఖ్యముగా "అఫర్ డెబులిటీ", "ప్రాఫిటేబులేబిటీ" అంటే 3వ వేతన సవరణ చేయాలంటే పి.యస్.యు.లు లాభంగా ఉండాలి. లేదా ఇవ్వగల శక్తి కలిగి యుండాలి. కావున బి.యస్.ఎన్.ఎల్. గత 3 సం॥ల నుండి లాభములో లేదు. ఇవ్వగల శక్తి అంటే పి.యస్.యు. యొక్క ఆర్థిక వనరులు మరియు నాణ్యతమైన సర్వీసు ఇచ్చుట కూడా లాభాలతో ముడిపెట్టబడినదే. ఇలాంటి పరిస్థితులలో "అఫర్‌డేబల్" అనే దానిని మినహాయించి, మూడవ వేతన ఒప్పందం బి.ఎస్.ఎన్.ఎల్. లోని ఉద్యోగులకు ఇవ్వాలన్నది మన వాదన. బి.యస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ కూడా అదే విధమైన దోరణిలో వున్నది. తేది. 21-11-2016న శ్రీ సతీష్ చంద్ర కమిటీ తన నివేదికను ఇస్తూ 15% ఫిట్‌మెంట్‌ను కూడా ఇవ్వాలని సూచించినది. ఇది ఎగ్జిక్యూటీవ్‌లకు మాత్రమేనని గుర్తుంచుకోవాలి. 5 నెలల నుండి ఆ రిపోర్టును అమలు చేయడానికి ప్రభుత్వము నుండి ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. ఈ మధ్య కాలంలో నాన్ ఎగ్జిక్యూటీవ్‌లకు 3వ వేతన ఒప్పందం గూర్చి బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ తేది. 26-12-2016న ఒక కమిటీ నియమించినది. దానికి విధి విధానాలు డి.పి.ఇ. నుండి రాలేదు. ఈ కమిటీ వేయడం ఒక కంటి తుడుపు మాత్రమే. ఈ నేపధ్యంలో జరిగిన పరిణామాలను మీ ముందు పెడుతున్నాను. ఎ) 12-5-2017న క్యాబినెట్ సెక్రటరీ గారు పి.ఎస్.యు.ల సెక్రటరీలతో సమావేశం జరిపి 3వ వేతనమును ఇచ్చుటలో స్థితిగతుల గూర్చి చర్చించినారు. డి.ఒ.టి. నుండి అడిషనల్ సెక్రటరీ గారు హాజరై బి.ఎస్.ఎన్.ఎల్.లో 3వ పి.ఆర్.సి. రావాలంటే అఫర్‌టేబుల్ అనే దానిని మినహాయించాలని కోరలేదు. కనీసం ఒక మాట కూడా మాట్లాడలేదు. దానివలన 3వ పి.ఆర్.సి. బి.ఎస్.ఎన్.ఎల్.లోని ఉద్యోగులకు రావడములో చాలా క్లిష్టపరిస్థితులు తెచ్చిపెట్టింది. క్యాబినెట్ నోట్ తయారై ఆమోదము పొందినచో మన పరిస్థితి ఇంకా ఇబ్బందుల్లోకి నెట్టివేయబడుంది. డి) పై దానిని పురస్కరించుకొని 5-6-2017న అన్ని యూనియన్లు / అసోసియేషన్ల కార్యదర్శులు సి.ఎం.డి. గారిని కలిసి వివరముగా చర్చించుట జరిగినది. సి.ఎం.డి. గారు 3వ పి.ఆర్.సి. గురించి మాట్లాడుతూ బి.యస్.ఎన్.ఎల్.లో నెలకొన్న పరిస్థితులను తెలియజేసారు. వారు కూడా బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు 3వ పి.ఆర్.సి. రావాలని ఆకాంక్షతో ఉన్నానని తెలియజేశారు. వారు తమ వంతు కృషిగా 14-3-2017న బి.ఎస్.ఎన్.ఎల్. ఏర్పడిన నాటి నుండి ఇప్పిటి వరకు నెలకొన్న పరిస్థితులను తెలియజేస్తూ డి.ఒ.టి.లో ఒక ప్రెజెంటేషన్ కూడా ఇచ్చారు. వారు అఫర్‌డేబుల్ అనే దానిని బి.ఎస్.ఎన్.ఎల్.లో జరుగు పి.ఆర్.సి.తో ముడిపెట్టవద్దని తేది. 08-6-2017 న డి.ఒ.టి.కి ఒక డి.ఓ. లెటరు కూడా వ్రాసినారు. దానిలోని ముఖ్యాంశాలు.

1. బి.ఎస్.ఎన్.ఎల్. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడిన కంపెనీ అని మరియు సామాజిక సాంఘీక బాధ్యతలు నిర్వహిస్తున్నదని తెలియజేశారు.

2. ప్రస్తుతం టెలికం సెక్టార్‌లో నెలకొన్న స్టిఫ్ కాంపిటేషన్‌లో నిలబడగల శక్తి బి.ఎస్.ఎన్.ఎల్.కు ఉన్నదని తెలిపారు.

3. 14వ ఫైనాన్స్ కమీషన్ రిపోర్టు ప్రకారము బి.ఎస్.ఎన్.ఎల్. "ప్రియార్టీ సెక్టార్"లో యున్నదని చెబుతూ 2011-12 నుండి 2015-16 వరకు టెలికం సర్వీసెస్ ఆపరేషన్ల ద్వారా రూ. 25,912 కోట్ల నుండి 28,449 కోట్లకు చేరిందని, మొత్తం రెవెన్యూ రూ. 27,933 కోట్ల నుండి 32,918 కోట్లకు చేరిందని తెలియజేశారు. మరియు ఆపరేషనల్ ప్రాఫిట్ -691(2013-14) నుండి + 3856 (2015-16) కోట్లకు చేరిందని కూడా తెలియజేశారు. కంపెనీ నష్టాలు కూడా 8234 (2014-15) కోట్ల నుండి 3,880 (2015-16) కోట్లకు తగ్గిందని తెలియజేశారు.

బి.యస్.ఎన్.ఎల్.లో పని చేసే డి.ఒ.టి. ఉద్యోగులకు 7వ వేతన ఒప్పందం అమలు చేశామని, అదే విధంగా వారితో పనిచేస్తున్న బి.యస్.ఎన్.ఎల్‌లో అబ్జార్బ్ అయిన వారికి కూడా 3వ పి.ఆర్.సి. ఇవ్వాలని ఖచ్చితంగా తెలియజేశారు.

5. ఇట్టి పరిస్థితుల్లో బి.యస్.ఎన్.ఎల్.లో 35 వేలకు పైగా నూతన ఉద్యోగులను నియమించబడినారని, వారిని ప్రోత్సహించవలసిన బాధ్యత బి.యస్.ఎన్.ఎల్.పై ఉన్నదని, మరియు 2వ వేతన ఒప్పందం వలన 25 వేలకు పైగా ఆర్.ఎం.లకు స్టాగినేషన్‌తో మగ్గుతున్నారని వారికి 3వ పి.ఆర్.సి. వస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలియజేశారు.

6. బి.ఎస్.ఎన్.ఎల్.లో రిటైర్డ్ అయిన వారి పెన్షన్ కంట్రిబ్యూషన్‌ను వాస్తవ బేసిక్‌పై కాకుండ మ్యాగ్జిమం బేసిక్ పై పే చేస్తుందని తెలియజేస్తూ, దాని వలన బి.ఎస్.ఎన్.ఎల్.పై 1000 కోట్లకు పైగా భారం గత 5,6 సంవత్సరాల నుండి అధనంగా పడుతుందని చెబుతూ 3వ పి.ఆర్.సి. రానిచో రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ రివిజన్ ఉండదని దాని వలన తీరని నష్టం జరుగుతుందని చెప్పారు.

7. 1999లో తయారు చేసిన టెలికం పాలసీకి అనుగుణంగా బి.ఎస్.ఎన్.ఎల్. పని చేస్తూ వచ్చిందని,ఇతర కంపెనీల లాగా బి.ఎస్.ఎన్.ఎల్. అప్పుల్లో లేదని 1.25 లక్షల కోట్ల విలువ గల భూములు ఉన్నాయని ఎవ్వరు వెళ్ళని ప్రదేశాలలో 691 టవర్స్ నిర్మించామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు 26 వేల గ్రామ పంచాయితీలకు బ్రాండ్ బ్యాండ్‌లు ఇచ్చామని తెలియజేశారు. దేశంలో తుఫానులు వచ్చినా, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా బి.ఎస్.ఎన్.ఎల్. నెట్‌వర్క్ ఒక్కటే పనిచేసిందని తెలియజేశారు.

8. బి.ఎస్.ఎన్.ఎల్. తన కార్మికులకు 15% ఫిట్‌మెంట్‌తో 3వ పి.ఆర్.సి. ఇవ్వడానికి సుముఖంగా ఉన్నదని దానికి అయ్యే ఖర్చులు కూడా భరిస్తామని డి.ఒ.టి.కి తెలియజేశారు. ఇప్పుడిప్పుడే కంపెనీ "టర్న్ అరౌండ్"లోకి వచ్చింది. ఇట్టి పరిస్థితుల్లో అఫర్‌డేబుల్ అనే దానిని బి.ఎస్.ఎన్.ఎల్.కు మినహాయించామని తెలియజేశారు. అఫర్‌డేబుల్‌ను పి.బి.టి.తో ముడిపెట్టరాదని చెబుతూ కంపెనీ సిక్ ఇండస్ట్రీ లిస్టులో కూడా లేదని చెప్పారు. సామాజిక బాధ్యతగా కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా వినియోగ దారులకు సేవలు అందిస్తున్నదని చెప్పారు. పి.బి.టి. అంటే ప్రాఫిట్ బిఫోర్ టాక్స్ అది గత 3 సంవత్సరాలకు వర్తిస్తుంది. కావున కార్మికులందరూ వాస్తవ పరిస్థితులను గుర్తించి 3వ పి.ఆర్.సి.ని సాధించుటకు జరిగే పోరాటంలో భాగస్వాములు కావాలని తెలియజేస్తున్నాము.

9. నాన్ ఎగ్జిక్యూటీవ్‌లకు 3వ పి.ఆర్.సి. గురించి బి.పి.ఇ. గైడ్‌లైన్స్ విడుదల చేయడానికి డి.ఒ.టి.పై వత్తిడి పెంచాలి మరియు కమ్యూనికేషన్ మినిస్టరు గారికి కూడా వాస్తవాలు తెలియజేయడానికి ప్రయత్నాలు జరుగుచున్నవి తేది. 1-1-2017 నుండి 3వ పి.ఆర్.సి. రావాలి. దీనిని గురించి మనమందరము కలిసి పోరాడి సాధించుకుందామనే పంథాలో నడవాలి.

II. టెలికం టెక్నీషియన్ (టి.ఎం.) పరీక్ష తేది. 20-08-2017న జరుపుటకు నోటిఫికేషన్ విడుదల చేసినారు. 15-6-2017 నుండి అప్లికేషన్లు స్వీకరిస్తారు. ఖాళీలు ఉన్న జిల్లాలలో ఈ పరీక్ష జరుగును.

III. జె.ఇ. (టి.టి.ఎ) 50% డిపార్టుమెంటల్ కోటా పరీక్షలు నిర్వహించాలని కార్పొరేట్ ఆఫీసులోని ఎస్టాబ్లిష్‌మెంట్ బ్రాంచ్

31-5-2017న ఉత్తర్వులు విడుదల చేసింది. పరీక్ష తేదీ మొ॥నవి డి.ఇ. బ్రాంచ్ వారు త్వరలోనే విడుదల చేస్తారు.

IV. రెండు రాష్ట్రాలను కలిపి కారుణ్య నియామకాల గురించి 800కు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండేవి. వాటిలో హెచ్.పి.సి. జరిపిన తరువాత 523 కేసులు రిజక్టు అయినవి. 9 మందికి మాత్రము ఉద్యోగాలు వచ్చినవి. (హైదరాబాద్ -4, ఖమ్మం -2, గుంటూరు -1, తిరుపతి -1, వైజాగ్ -1), ఇంకా 300 దరఖాస్తులు పెండింగులో వున్నవి. వాటిలో 109 దరఖాస్తుల అభ్యంతరములకు రిప్లైయి రావలసి వున్నది. అవి రాగానే హెచ్.పి.సి. పెట్టి మినిగిలి 40 పోస్టులను భర్తీ చేస్తారు. దీని తర్వాత వచ్చే సంవత్సరము నుండి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం వారు హెచ్.పి.సి.లు నిర్వహించుకుంటారని తెలియవచ్చింది.

V. కేరళ కోర్టులో కౌన్సిల్స్ ఏర్పాటు చేయు విధానముపై వేసిన కేసు 27-05-2017న క్లోజ్ చేయాలని తీర్పు వచ్చింది. డబ్ల్యూ.పి.(సి) నెం. 1365/2013 (ఎ)

VI. 31-5-2017 నాటికి జిల్లాలలో ట్రాన్సఫర్ల ప్రక్రియను ముగించాలని సర్కిల్ ఆఫీసు చెప్పినా నిజామాబాద్, వరంగల్, అదిలాబాద్ జిల్లాలలో ఇంకా ఒక్క కొలిక్కిరాలేదు. సంగారెడ్డిలో ప్రత్యేకించి అప్పటి జి.ఎం. గారు అదే తేదీన పదవీ విరమణ చేసినారు. కానీ యూనియన్లతో చర్చించి అది ఒక రూపానికి రాక ముందే 29-5-2017న సంతకం చేసి ఆర్డర్లు ఎక పక్షంగా ఇచ్చారు. అవసరమున్నచోట స్టాఫ్‌ను కావాలని అవసరం లేని చోటకు ఇచ్చి కొందరిని తృప్తి పర్చాలనే ఆలోచన రిటైర్‌మెంట్‌కు మంది ఆ జి.ఎం. గారికి ఆలోచన రావడంవిచిత్రం. రిక్వెస్టులు అమలు చేయు విధానమును కాదనటం వారికే చెల్లింది. ఈ పద్ధతులు మానుకోవాలని అధికారులను కోరుచున్నాము. దీనికి బిన్నంగా నిజామాబాద్ జి.ఎం. గారు ముందుగా నిర్ణయం తీసుకోరు. ఒక వేళ క్రింది స్థాయి అధికారులు నిర్ణయం తీసుకుంటే అది సరియైనది కాదని కన్ఫ్యూజన్ క్రియేట్ చేయడంలో వారు సిద్ధహస్తులు. దాని వలన బి.ఎస్.ఎన్.ఎల్.లో మంచి వాతావరణము లేకుండా పోతుంది. ఈ పరిస్థితులలో అవృద్ధి చేయాలంటే సాధ్యపడదని తెలియజేస్తున్నాము.

VII. కా॥ టి. నరేందర్ మన సర్కిల్ అధ్యక్షులు తేది. 31-5-2017న సూపర్ యాన్యువేషన్‌లో పదవీ విరమణ చేసినారు. వారికి ఎన్.ఎఫ్.టి.ఇ, తెలంగాణ సర్కిల్ శుభాక్షాంక్షలు తెలియచేస్తున్నది.

VIII. నేషనల్ ఫోరం ఆఫ్ బి.ఎస్.ఎన్.ఎల్. యూనియన్స్ / అసోసియేషన్సు పిలుపు మేరకు అన్ని జిల్లా కేంద్రాలలో మరియు సర్కిల్ హెడ్ క్వార్టర్లలో 3వ పి.ఆర్.సి. సాధించుకొనుటకు తేది. 14-6-2017 న లంచ్ అవర్ డెమానిస్ట్రేషన్ జరిగినది. అందులో పాల్గొన్న అందరికి విప్లవాభివందనములు తెలియజేస్తున్నాము.

ఇట్లు

తమ విధేయుడు

(ఎ. రాజమౌళి)

సర్కిల్ కార్యదర్శి